HHR17-1-7-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంధము - కార్యక్రమం 7

**అనౌన్సర్a:...**క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంధంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హార్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంధంలోని సందేశాన్ని అర్ధం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

ఈ రోజు “హార్మగిద్దోను, రెండవ రాకడ, నిత్య భవిష్యత్తు, ప్రకటన 14-22” అనే అంశంపై మూడు భాగాల ధారావాహికను ప్రారంభించబోతున్నాము. మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫెసర్. నలభైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు. డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చిలో సీనియరు పాస్టరుగా ఉన్నారు. డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. మా కార్యక్రమాన్ని చూస్తునందుకు వందనములు. మనం ఈ కార్యక్రమంలో ప్రకటన గ్రంధాన్ని క్రైస్తవ సంఘంతో యేసు చెప్పిన చివరి మాటల్ని అధ్యయనం చేస్తున్నాం. ముగ్గురు ప్రఖ్యాత పండితులు దీన్లో పాల్గొంటున్నారు. ఈ సమాచారపు ప్రాధాన్యతను మీకు తెలిపేందుకు వారుసగా అన్ని అధ్యాయాలను ధ్యానిస్తున్నాం. ఎడ్, ఈ కార్యక్రమంలో మొదటి సారి చూస్తున్న ప్రేక్షకులకోసం, ఇంతవరకు చర్చించిన సంగతులను గ్రంధంలో మనమున్న స్థానాన్ని గురించి క్లుప్తంగా చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:...**సరే జాన్, మొదటి అధ్యాయం ఉపద్ఘాతం నుండి ప్రారంభిద్దాం. యేసు పత్మాసు దీవిలో యోహానుకు ప్రత్యక్షమై ప్రకటన గ్రంధాన్ని వ్రాయమని ఆజ్ఞాపించాడు. గ్రంధంలోని వన్ని యేసును గురించిన సంగతులే. తర్వాత, రెండవదిగా, ఆసియా మైనరులోని ఏడు సంఘాలకు వ్రాసిన పత్రికలు. తర్వాత మూడవది పరిష్కరించబడవలసిన ఒక సమస్య ఉన్నది. ఏడు ముద్రల తోలు చుట్ట. దేవుని వద్ద నుండి అధికారాన్ని పొంది, ఆరాధనలకు అర్హుడైనవాడు, తండ్రి వద్దనుండి గ్రంధాన్ని తీసుకుని, ముద్రలను విప్పి, తీర్పులను ప్రకటించి, దేవుని రాజ్యాన్ని భూమికి తెచ్చేందుకు వస్తున్నాడు. గ్రంధంలో మనం చదువుతున్న సంగతి ఇదే. గొర్రెపిల్ల క్రీస్తు ప్రత్యక్షమై నందున సమస్య తీరిపోయింది.

తర్వాత ఏడు ముద్రలను ఆ తర్వాత గొర్రెపిల్ల ఉగ్రత ద్వారా కలిగిన తీర్పులను మనం చూడగలం. తర్వాత ఏడు బూరలను వాటి ద్వారా కలిగిన తీర్పులను చూస్తున్నాం. తర్వాత ప్రకటన గ్రంధం మధ్య భాగంలో ఆగి 12, 13 వ అధ్యాయాలలో, ఈ అంత్యకాలపు మహా నాటకంలో ఈ ఏడుగురు పాత్రధారులు చేస్తున్న పనులను మనం తెలుసుకున్నాం. చివరగా ఏడు తెగుళ్లను చూస్తున్నాం. ప్రకటన గ్రంధం చివరిలో ఈ పాత్రల తీర్పులు వస్తున్నాయి.

పద్నాలుగవ అధ్యాయం జరుగుతున్న సంగతుల్ని తెలుపుతుంది. బబులోను పతనం ఈ అధ్యాయంలో ప్రకటించబడింది. పదిహేనవ అధ్యాయంలో ఏడు తెగుళ్లను చేతపట్టుకుని ఉన్న ఏడుగురు దూతలు దేవుని న్యాయ తీర్పు మహా పాత్రలో ముంచుకుంటారు. తర్వాత 16 వ అధ్యాయంతో ప్రారంభించి ఏడు పాత్రల తీర్పులు వివరించబడినాయి దేవుని కోపం సమాప్తమైనదని వాక్యం చెబుతున్నది. కనుక మీరు వదిలిపేయబడితే గొర్రెపిల్ల ఉగ్రత సాతాను ఉగ్రత, తండ్రి యగు దేవుని ఉగ్రతకు లోనవుతారు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. తర్వాత రాబోతున్న సంగతులకు ఉపోద్ఘాతంగా కొన్ని ముఖ్యాంశాలను చెప్పమని మార్కును అడగబోతున్నాను. ఐతే ఇక్కడ పడుతున్న స్త్రీతో పోల్చి చెప్పాడు ఈ సంగతులతో దానికేంసంబంధమున్నదో చెప్పండి.

**ఎడ్ హిండ్సన్:...**చూడండి, తండ్రులందరికీ భార్యల ప్రసవ వేదనను గురించి తెలుసు. నొప్పులు మెల్లగా ప్రారంభమౌతాయి గాని, తర్వాత నొప్పులు తీవ్రమౌతుంటాయి. మరింత తీవ్రంగా, తర్వాత మరింత వేగంగా, త్వరత్వరగా నొప్పులు వస్తూ చివరికి బిడ్డను ప్రసవిస్తుంది. ఈ చివరి ఫలితాలు వస్తున్నాయని యేసు చెబుతున్నట్లున్నది. అది మెల్లగా ప్రారంభమైన తర్వాత వాటి వేగం మరింత పెరుగుతుంది. వేగంగా మరింత వేగంగా తర్వాత పాత్రల తీర్పుల వంటి చివరి తీర్పులు అక్షరాలా ఒకదాని వెనుక ఒకటి వస్తున్నట్లు అనుసరించి వస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఒక మహాభయంకర విస్ఫోటనం ప్రపంచాన్ని నాశానపు అంచుకు నెడుతున్నట్లు కనిపిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:...**నిజమే. మరి మార్క్, జరగబోయే సంగతుల్ని ముందు గానే తెలిపే కొన్ని అంశాలు దీన్లో ఉన్నాయన్నారు. కొన్నిటిని చెప్పండి.

**డా. మార్క్ హిట్చ్ కాక్:...**ఔను. మీరు మూవీ చూసేందుకు వెళ్తే త్వరలో రాబోయే సినిమాల ట్రైలర్ చూపిస్తారు. దీన్లోని మంచి దృశ్యాల్ని చూపిస్తారు. 14వ అధ్యాయంలో ఉన్నది ఇదే. జరగబోయే సంగతుల

ఫోటోలను ఇక్కడ చూపించారు. మొదటి ఫోటోనాకు నచ్చింది. ఎందుకంటే ప్రకటన గ్రంథం 7వ అధ్యాయంలోని ఒక లక్షనలబై నాలుగువేల మంది అనే సంఖ్య శ్రమల కాలం మొత్తం కనబడుతూనే ఉంటుంది. వెయ్యేండ్ల పరిపాలనకు యేసు క్రీస్తు తిరిగి వచ్చిన దృశ్యమది. గ్రంథంలో ఈ అంశాన్ని ఎందుకిక్కడ రాశారనవచ్చు. ఎందుకంటే దానికి ముందున్న పదమూడవ అధ్యాయం క్రూరమృగాన్ని గురించి, అబద్ధ ప్రవక్తను గురించి చెబుతున్నది. దాని చదివిన తర్వాత మనిషి దీన్లోంచి బైటపడగలడా అనిపిస్తుంది. అక్కడ మనం నూట నలువది నాలుగు వేల మందితో గొర్రెపిల్లను చూసినప్పుడు దేవుడు నిత్యకాలం వారిని కాపాడతాడని గ్రహిస్తాం.

14 వ అధ్యాయంలో క్రూరమృగాన్ని అనుసరించే వారికి కలుగాబోయే శ్రమలను చూస్తున్నాము. అతనిని అనుసరించే వారు అగ్నిగుండంలో వేయబడతారు వారు నిత్యకాలం అక్కడ హింసించ బడతారని వాక్యం చెబుతున్నది. దేవుడు నీతిమంతులను కాపాడతాడు. బబులోను పతనాన్ని గురించి 17, 18 అధ్యాయంలో వ్రాయబడి ఉన్నది.

తర్వాత ఈ అధ్యాయం లోకంలో జరుగబోయే గొప్ప పంట కోతాలో ముగుస్తున్నది. పాత్రల తీర్పులు పోయబడినప్పుడిది జరుగుతుంది. తర్వాత చివరిగా, గుఱ్ఱముల కళ్లెములవరకు రక్తం ప్రవహించే గొప్ప యుద్ధం గురించి వ్రాయబడింది. 19 వ అధ్యాయంలో రానున్న హర్మగిద్దోను యుద్ధాన్నిది సూచిస్తున్నది. కనుక, ఈ సంగతుల్ని ప్రకటన గ్రంథంలో తర్వాత జరుగబోయే విషయాలను ముందుగానే తెలుపుతున్నాయి.

**ఆంకర్ బర్గ్:...**సరే రోన్ ఇక్కడ కొంత విరామమున్నది. మనం పాత్రధారుల్ని గురించి చర్చించాం. చివరిగా పాత్రల తీర్పులు అనగా దేవుని ఉగ్రతను గురించి చర్చించబోతున్నాం. అవి కేవలం కొన్ని పాత్రల పైననే

కాదు, ఈ తీర్పులన్ని మొత్తం ప్రపంచానికి వర్తిస్తాయి. కనుక ఇక్కడే లోకంపై సుత్తి దిగబోతున్నది. మొదటి పాత్ర తీర్పు ఏమిటి?

**డా. రోస్ రోడేస్:...**సరే, మొదట్లోనే పరిస్థితి బాగా లేదు. ఇప్పుడు మరింతగా పాడైపోయింది. బాధను మరింత ఎక్కువ చేసేందుకు మొదటి పాత్ర తీర్పులో ప్రజలకు పుండ్లు పుట్టాయి. శరీరాలపైన అంతటా బాధకరమైన పుండ్లు పుట్టాయి. ఈ పుండ్లు మరింత అధికమౌతాయేగాని ఎన్నడు మానవు.

**ఆంకర్ బర్గ్:...**ఔను, ఇక రెండవ పాత్ర?

**హిట్చ్ కాక్:...**చూడండి. పాత్రల తీర్పుల గురించిన అద్భుత విషయమేమంటే, - విషయాన్ని త్వరగా చెప్పి ముగిస్తాను. ఈ పాత్రల తీర్పులకు, దేవుడు ఐగుప్తుమీదికి పంపిస్తున్న తెగుళ్లకు అనేక పోలికలున్నాయి.

**ఆంకర్ బర్గ్:...**ఔను వివరించండి.

**హిట్చ్ కాక్:...**చూడండి. నేను సేవించుటకు దేవుడు ఎవరని గతంలో ఫరో రాజు అడిగాడు. క్రీస్తు విరోధి కూడా ఇదే మాట చెబుతున్నట్లున్నది. ఈ దేవుడు ఎవరు? నేను సేవించాల్సిన దేవుడు ఎవరు? అతడు తానే దేవుడంటున్నాడు. నిర్గమకాండం లోని మోషే కీర్తన ప్రకటన 15 లో ప్రస్తావించబడింది. ప్రకటన 15 లోని గాజు సముద్రం నిర్గమకాండంలోని ఎర్ర సముద్రంలా కనిపిస్తున్నది. ఇలాంటి అనేక పోలికలు. ఇక్కడ వీటిని తెగుళ్లన్నారు. *7* తెగుళ్లు అక్కడ పది తెగుళ్లున్నాయి. కనుక ఇక్కడ దేవుడు 'ఇది ఐగుప్తులో ఉన్న పరిస్థితి లాంటిదే'. నేను నిజమైన దేవుడనని నమ్మకుండా తానే దేవుడనని చెప్పుకుంటున్నాడని దేవుడంటున్నాడు. దేవుడు ఏ తెగుళ్లను మళ్ళీ ఇక్కడ పంపిస్తున్నట్లుగా ఉన్నది. పాత్రల తీర్పులలో రెండవ దానిలో సముద్రం రక్తంగా మారుతున్నది. గతంలో నైలునది రక్తంగా మారిన విధంగానే ఇది కూడా ఉన్నది.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఇక్కడ సముద్రం రక్తమైంది.

**హిట్చ్ కాక్:...**ఔను. మొత్తం సముద్రం రక్తమైయింది. కనుక శ్రమల కాలం చివరిలో ఈ పాత్రల తీర్పులు వస్తాయని గ్రహిస్తున్నాం. ఎందుకంటే, రాబోతున్న తీర్పుల తీవ్రతతో మానవ జీవితం ఎక్కువ కాలం సాగే వీలులేదు.

**ఆంకర్ బర్గ్:...**ఆ తర్వాత ఏమిటి?

**ఎడ్ హిండ్సన్:...**యేసు క్రీస్తు తిరిగి రాకపోతే, భూమి తనను తానే నాశనం చేసుకుంటుంది. ప్రజలు తమను తామే చంపుకుంటారు. ఐతే ఏడు పాత్రల తీర్పులు, బూరల తీర్పుల పైననే ఆధారపడి ఉండటం ఆసక్తికరంగా ఉన్నది. బూరల తీర్పులు భూమిలో మూడవ భాగాన్ని నాశనం చేశాయి. పాత్రల తీర్పులు, మొత్తం భూమిని నాశనం చేశాయి. మొదటి తీర్పు భూమిపైన, రెండవ తీర్పు సముద్రంపైన - మూడవది నదులపై జలధారలపై నాలుగవది సూర్యునిపైన, గాలిపైన - ఐతే సూర్యుడు వాతావరణంలోంచి ఓజోను పొరలోనుండి ప్రజల్ని తీవ్రమైన వేడితో కాలుస్తున్నాడు. దీనిని జాగ్రత్తగా గమనిస్తే ఏదో న్యూక్లియరు సమస్య వాతావరణాన్ని కలుషితం చేసి నాశనం చేస్తున్నట్లు అనిపిస్తుంది.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఆ తర్వాతి పాత్ర తీర్పు ఏమిటి?

**రోడేస్:...**ఆ తర్వాతి పాత్ర తీర్పు వలన భూమిని ఎంతో బాధ కలుగుతున్నది. ఐదవ దూత తన పాత్రను క్రూరమృగం మీద కుమ్మరింపగా, దాని రాజ్యము పైన చీకటి కమ్మెను. మనుష్యులు వేదన వలన తమ నాలుకలు కరచుకొనుచుండిరి. ప్రజలు విపరీత వేదనలో ఉన్నప్పుడే నాలుకలు కరుచుకుంటూ ఉంటారు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. సరే, చివరి పాత్ర విషయం ఏమైంది?

**హిట్చ్ కాక్:...**పాత్రలలో ఆరవ పాత్రను హర్మగిద్దోను అన్నారు. ఈ మాటను ఈ కాలపు ప్రజలు కూడా ఉపయోగిస్తున్నారు. ఈనాడు మన సంస్కృతిలో ఈ పదాన్ని ప్రపంచపు అంతానికి లేక ఏదో కీడు సంభవించడానికి వాడుతున్నారు. ఐతే హర్మగిద్దోననే స్థలం నిజంగా ఉన్నదని పలువురు గుర్తించారు.

ఆరవ పాత్రను యూఫ్రటీసు నదిపై కుమ్మరించినపుడు తూర్పు దేశపు రాజులకు మార్గం సిద్ధపరచేలా ఆ నది ఎండిపోతున్నది. తూర్పు దేశపు రాజులెవరో మనకు తెలియదు. పలువురు రాజులు తూర్పు దేశపు రాజులు ఆ ప్రాంతానికి రావడంకోసం యూఫ్రటీసు మహా నది ఎండిపోయి మార్గాన్ని సిద్ధ పరుస్తున్నదని మనకు తెలుసు. నది ఎండి పోయిన తర్వాత తూర్పు దేశపు రాజులు ఇశ్రాయేలులోకి వస్తారు. ఈ రాజులు ప్రజల్ని పూర్తిగా నాశనం చేసేందుకు ఇశ్రాయేలు దేశంలోకి వస్తున్నట్లున్నది.

క్రీస్తు విరోధి ఇక్కడ తనపై సైన్యాన్ని తెచ్చి నిలుపుతాడు. ఇక్కడ జరగబోయే భయంకర యుద్ధం కోసం క్రీస్తు విరోధి తన సైనికుల్ని సమకూరుస్తున్నాడు. సైనికులు అందరూ అక్కడ కూడుకుంటారు. హార్మగిద్దోను ఇశ్రాయేలు ఉత్తర ప్రాంతంలో నిజంగానే ఉన్నది. దీనినే హర్మగిద్దోను లేక మెగిద్దో పర్వతము అంటున్నారు. 32 కిలో మీటర్ల పొడవు, 22 కిలోమీటర్ల లోయ ప్రక్కనున్న దీనిని నెపోలియను గొప్ప యుద్ధరంగమన్నాడు. యుగాంతంలోని చివరి యుద్ధం ఇక్కడే జరుగుతుంది. ఐతే దీని మధ్యలో, యేసు పరలోకంనుండి తిరిగి వస్తాడని ప్రకటన 19 చెబుతున్నది. ఇశ్రాయేలు దేశంలో కూడుకున్న సైన్యాలన్నీ ఇప్పుడు నాశనం చేయబడతాయి.

**ఆంకర్ బర్గ్:...**సరే చిన్న విరామం తీసుకోబోతున్నాం. తిరిగి వచ్చిన తర్వాత, హర్మగిద్దోను గురించి మాట్లాడుకుందాం. అక్కడ వరుసగా యుద్ధాలు, ఎందుకని జరిగాయి, ఎంతమంది పాల్గున్నారు. యేసు చివరిగా ఏం చేశాడు? చూస్తూనే ఉండండి వెంటనే వచ్చేస్తాం.

*****

**ఆంకర్ బర్గ్:...**సరే మేము మళ్ళీ వచ్చాము ఈ కార్యక్రమంలో డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్ కాక్, డా. రోన్ రోడెస్ లతో చేస్తున్నాం. లోకంలో అందరూ తెలుసుకోవాలని ఆశించే ఒక అంశాన్ని చర్చిస్తున్నాము. హార్మగిద్దోను వద్ద ఏం జరుగుతుంది? నిజముగా అక్కడ అందరూ పోగుచేయబడతారా? బైబిలు ఏమంటుంది? హార్మగిద్దోనును గురించి కేవలం. ఒక్క చోట మాత్రమే చెప్పబడటం, ఏం జరుగుతుందో వ్రాయబడటం ఆసక్తికరం. ఎడ్ వివరించండి.

**ఎడ్ హిండ్సన్:...**సరే, పాత్రల తీర్పుల చివరికి వచ్చే సరికి, ప్రపంచ సైన్యాలన్నీ ఈ స్థలంలో కూడుకుంటాయని వాక్యం చెబుతున్నది, హార్మగిద్ధోనసే స్థలంలో జరగబోయే చివరి మహా యుద్ధానికి ప్రపంచం సిద్ధపడుతున్నది. బైబిలు మొత్తంలో ఈ పేరు కనబడే స్థలం ఇదొక్కటే- ప్రకటన 16:16, అందరూ హార్మగిద్ధోనును గురించి మాట్లాడుతూ, ఆలోచిస్తూ, చింతిస్తూ, ఆందోళన పడుతున్నారు, బైబిలులో ఇది ఒక్కసారే ప్రస్తావించబడింది. ఐతే అదెంత నాటకీయమైనది. ఎందుకంటె, ఇప్పుడే ఈ చివరి పాత్ర గాలిలోకి పోయబడుతున్నది. మహా భూకంపం కలిగింది, పరలోకంలోంచి సమస్తమైనదంటున్న దేవుని స్వరం వినపడింది. యేసు మన మన పాపముల కొరకు మరణించి, సమాప్తమైనది అని చెప్పినటువంటి మాట కాదది. ఇది అది కాదు. ఇది అంతం ప్రపంచాలన్ని తీర్పులన్నీ ఇక్కడ పూర్తిగా సమాప్తమవుతున్నాయి. ఇది అంతం. తర్వాత బబులోను పతనానికి, క్రీస్తు రెండవ రాకడకు, హార్మగిద్దోను వద్ద జరిగే సంగతులకు రంగం సిద్ధమౌతుంది.

**ఆంకర్ బర్గ్:...**సరే. మార్క్ మొత్తం హార్మగిద్దోను యుద్ధమని పిలువదగిన ఈ హార్మగిద్ధోను యుద్ధాల్ని గురించిన వివరాల్ని చెప్పండి. ఏంజరగబోతున్నదో చెప్పండి.

**హిట్చ్ కాక్:...**చూడండి. ఒక సంగతిని త్వరగా చెప్పిముగిస్తాను. అనేకులు హార్మగిద్ధోనును ఒక సూచనలా తీసుకుంటున్నారు. నిజంగా ఉన్న స్థలాన్ని గురించి ఇది చెప్పబడిందని ఎలా నమ్మడమంటున్నారు. ప్రకటన

గ్రంధాన్ని గురించి ఆలోచిస్తే యోహాను పత్మాసు దీవిలో పరవాసిగా ఉన్నాడు. దాన్ని అక్షరాలా తీసుకుంటున్నా దీన్లోని ఏడు సంఘాలపేర్లను అక్షరాలా తీసుకుంటున్నాం. ఇశ్రాయేలుకు ఉత్తరంలో ఈ స్థలం నిజంగానే ఉన్నది. ఇది ఒక లోయకు, ఇస్రాడయలోను లోయకు ప్రక్కనే ఉన్నది. ఇదే హర్మగిద్దోను లోయ. ఇదే ఉత్తర ఇశ్రాయేలు నిజంగానే ఉన్నది.

కనుక క్రీస్తు విరోధి తన సైనికుల్ని అక్కడ సమకూరుస్తాడనుకుంటున్నాను లేఖనంలో మనం ఇతర చోట్ల వెతికితే, యోవేలు మూడవ అధ్యాయంలో, తీర్పు తీర్చుటకు దేవుడు అన్యులను యెహోషాపాతులోయలో సమకూరుస్తానని చెబుతున్నాడు. అది, యెరూషలేముకు తూర్పున ఉన్న కిద్రోను లోయెనని పలువురు అంటున్నారు. కనుక, వాస్తవంగా ఈ హర్మగిద్దోను యుద్ధం ఇశ్రాయేలు దేశం మొత్తం వ్యాపిస్తుంది. ఎందుకంటే గుఱ్ఱముల కళ్లెముల ఎత్తుకు రక్తం ప్రవహిస్తుందని 14వ  అధ్యాయం చెబుతున్నది. 184 మైళ్ళ పొడవును అనగా ఇశ్రాయేలు దేశం మొత్తం పొడవును రక్తం ప్రవహిస్తుంది.

కనుక ఇశ్రాయేలు దేశం మొత్తం యుద్ధంలో ఇరుక్కుంటుంది. భూలోకపు సైన్యాలన్నీ అక్కడకూడుకుంటాయి. తూర్పు దేశాల రాజుల్ని గురించి తూర్పు దేశాల రాజులకు మార్గాన్ని సిద్ధపరిచేందుకు యూఫ్రటీసు మహా నది పూర్తిగా ఎండిపోతున్నది. ఐతే చివరి మహా యుద్ధం కోసం అన్ని దేశాల ప్రజలు సమకూర్చబడతారు.

**ఆంకర్ బర్గ్:...**ప్రశ్న. అమెరికా సైనికులు కూడా అక్కడ ఉంటారా?

**హిట్చ్ కాక్:...**ఔను. వాక్యాన్ని అక్షారాలా తీసుకుంటే వారు అక్కడుంటారు. అమెరికనులుగా ఈ దేశాన్ని ప్రేమిస్తున్న మనం దీన్ని అర్థంచేసుకోవడం కష్టం. ఔను, సంఘంపైకెత్తబడిన తర్వాత, విశ్వాసులు ఈ లోకంలో నుండి వెళ్ళిపోతారు. అమెరికా కూడా ఇశ్రాయేలుకు వెనుదిరిగి యూదులందరిని తుడిచిపెట్టాలనే ప్రయత్నంలో సాతానుతో కలిసుకుంటుంది. ఎందుకంటే యేసు త్వరలో వస్తున్నాడని సాతాను

తెలుసుకుంటాడు. కనుక లోకంలోని యూదులనందరిని. ఒకేసారి మట్టుపెట్టేందుకు అతడు చేయబోతున్న చివరి ప్రయత్నమిది. ఐతే ఆయా దేశాలు అక్కడ కూడుకున్నపుడు గొప్ప ఆశ్చర్యాన్ని చూడబోతున్నారు.

**ఎడ్ హిండ్సన్:...**ఔను. జాన్, మనం వెనక వదిలిపేయబడకూడదనేందుకు ఇది మరొక కారణం. అప్పుడు మనం క్రీస్తు విరోధికి సైనికులముగా, క్రీస్తు ఆ సైన్యాన్ని నాశనం చేసేందుకు వచ్చినపుడు ఆ సైన్యంలో ఒక భాగంగా ఉంటాం.

**రోడేస్:...**మొదటి అధ్యాయంలో మేము చెప్పిన సంగతి గుర్తున్నదా? మనం క్రీస్తును గురించి చర్చించాం. యేసు క్రీస్తు లక్షణాలను గురించి చేర్చుకున్నాం. ఆయన తన దివ్య దృష్టితో సమస్తాన్ని చూస్తుంటాడు. జరిగే సంగతులనన్నింటిని గమనిస్తుంటాడు. యెరూషలేమును నాశనం చేసేందుకు ఈ సైన్యాలు వచ్చినపుడు యేసు క్రీస్తు సమస్తాన్ని గమనిస్తుంటాడు. 80 మైళ్ళు దక్షిణాన మిగిలిన వారిపై వారు దాడి చేస్తున్నపుడు యేసు క్రీస్తు గమనిస్తుంటాడు, ఇది యేసు క్రీస్తు రెండవ రాకడకు దారితీస్తుంది. క్రీస్తు రెండవ రాకడ మనల్ని రక్షించేందుకే జరుగుతున్నదని మనం గ్రహించాలి. ఎందుకంటే, వారు జీవితంలో మొదటి సారి, యేసు క్రీస్తును నమ్మి, కొత్తగా జన్మించి, ఇప్పుడు ఒక్క సారిగా యేసు క్రీస్తు మెస్సయ్య అనే సంగతిని ఇక్కడ గుర్తించగలుగుతున్నారు. ఆ అంధకారం వారి కనులలో నుండి పూర్తిగా తొలగిపోయింది. క్రీస్తు ఎవరని వారిప్పుడు గ్రహించారు. వారు వేడుకుంటుండగా యేసు తిరిగి వచ్చి తప్పక వారిని రక్షిస్తాడు.

**ఆంకర్ బర్గ్:...**మీరు స్వేచ్ఛాసంఘాలలో పెరిగారు.

**రోడేస్:...**నిజమే.

**ఆంకర్ బర్గ్:...**ఈ సంగతుల్ని నమ్మని బోధించిన సంఘం. దీన్ని మీరు తెలుసుకోకూడదన్నారు. మీరు మొదట్లో క్రైస్తవులే కాదు. చర్చికి మాత్రం వెళ్లి వస్తుంటారు. మీ దృక్పథం ఏవిధంగా మారింది.

**రోడేస్:...**మొదట్లో నేనూ క్రైస్తవుడనే ననుకున్నాను. చర్చి ఆరాధనలకు వెళ్తూ మంచివానిగా జీవిస్తూ సమాజంలో మంచి పనులు చేస్తున్నట్లైతే, నేను క్రైస్తవునిగా మారిపోతాననుకున్నాను. మనిషి తన హృదయంలో దేవుని అంగీకరించినపుడు రెండవ రాకడ వస్తుందని కొందరున్నారు. షేక్స్పియర్ నాటకాల్ని వ్రాసినట్లే బైబిలు కూడా వ్రాయబడిందన్నారు. నాకు వాస్తవం తెలియదు.

ఐతే, బైబిలు ప్రవచనం నన్నాకర్షించింది. అప్పుడు నేను హాలీవుడులో పనిచేసేవాణ్ణి. హాలీవుడులో నేను పైకి రావాలనుకున్నాను. ద టునైట్ షో, మెర్వ్ గ్రిఫ్ఫిన్ మరియు దినా షోర్ లాంటి ప్రజాదరణ షోలను చేస్తుండేవాడిని అంతేకాక పాట్ బూనే, అతడి కుటుంబముతో కలిసి పనిచేస్తుండేవాడిని. వారు, నేనెప్పుడూ వినని బైబిలు ప్రవచనాల షో లను చేస్తుండేవారు. నేను సంఘంపైకెత్తబడటం, రెండవ రాకడ, క్రీస్తు విరోధి, శ్రమల కాలం వంటి సంగతులను గురించి తెలుసుకోవడం ప్రారంభించాను. ఈ వివరాలన్నిటినీ తెలుసుకుని క్రీస్తు విశ్వాసిగా మారిపోయాను, తర్వాత త్వరలో నా సోదరులు, సోదరీలు విశ్వాసులుగా మారారు కొన్నాళ్ల తర్వాత తల్లిదండ్రులు విశ్వాసులయ్యారు. దేవుడు బైబిలు ప్రవచనాన్ని నాకుటుంబంలో వాడుకున్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఈ కథలో ముందుకు సాగుదాం. ప్రజలీ అంశాన్ని తప్పకుండా వినాలి. ఎందుకంటె, నేడు చర్చీలలో పలువురు పాస్టర్లు ఏదో ఒక కారణాన్ని బట్టి ప్రజలకు బైబిలు ప్రవచనాల్ని మొదటిసారి వింటున్నారేమో. ప్రవచనాల్ని ఎవరైనా నమ్ముతున్నారా అని అడుగుతున్నారు. ఔను. ప్రపంచ వ్యాప్తంగా అనేక వేల మంది క్రైస్తవులు ప్రవచనాలను ముఖ్యంగా అది మీ బైబిలులోనే ఉన్నది. బైబిలును లోతుగా చదవండి. చదివితే మేమేం చెబుతున్నామో మీకు అర్థమవుతుంది. బైబిలు చెబుతున్న సంగతుల్ని మాత్రమే మేము మాట్లాడుతున్నాం. సరేనా? దేవుడే దీన్ని ఇచ్చినట్లయితే, దీన్ని మనం తెలుసుకోవాలని కోరుతున్నట్లైతే, మీరు ఈ సత్యాలను అంగీకరించి దీని మార్గంలో నడిచివెళ్లాలి.

సరే. చివరి భాగానికి వస్తున్నాం. ఐతే దేశాలన్నిటిని నాయకులను ఒక చోట చేర్చేందుకు క్రీస్తు విరోధి పాశవిక శక్తులను  పంపిస్తున్నాడు? వారిని హోలీ ల్యాండ్ లోకి తీసుకు వచ్చే సందేశమేమిటి?

**హిట్చ్ కాక్:...**వారు అద్భుతాలను సూచక క్రియలను చేస్తారు. అద్భుతాలతో ప్రజల్ని మోసగిస్తారు. ఈ అద్భుతాలు జరగడం కళ్ళతో చూస్తున్నారు. ఐతే, వారు యూదుల నందరిని చంపాల్సిందే నని చెబుతున్నారు. ఎందుకంటే, ఇక్కడ జరుగుతున్న సంగతులకన్నిటికి వీరే కారణమేమో. మనం మొదట చెప్పుకున్న ఇద్దరు సాక్షులు, మోషే, ఏలియాలు, తిరిగి వచ్చి ఈ తీర్పులను గురించి ప్రకటిస్తారు. ప్రభువు సేవకులైన లక్ష నలబై నాలుగు వేల మంది యూదులను కాలిలోగుచ్చుకున్న ముల్లులా వీరుతలుస్తున్నారేమో. ఈ యూదులను పూర్తిగా నాశనం చేసి చంపేస్తే లోకంలో సమస్తం శాంతిస్తుందనుకుంటా రేమో. మనకు సరిగా తెలియదు. ఐతే యూదుల్ని తుడిచి పెట్టేందుకు ఏదో మోసపు సందేశం ప్రకటించ బడుతుంది.

**ఆంకర్ బర్గ్:...**ఔను, ఇక ముగించుకుందాం. ఎడ్. ఒక నిమిషం మాత్రమే సమయమున్నది. వాస్తవమేమిటంటే, యూదా ప్రజలలో కొందరు, మూడింట రెండు భాగాల ప్రజలు యేసును తిరస్కరిస్తే మూడింట ఒక భాగం అంగీకరిస్తారు. వీరు దేవునితో నడుస్తారు. వీరు అరణ్యంలో ఉన్నారు. క్రీస్తు ఎదుట ప్రార్ధిస్తున్నారు. ఐతే హర్మగిద్దోను యుద్ధం వారి మీదకి త్వరలో రాబోతున్నది. వారు సమస్యల్లో ఉన్నారు. మొత్తం ప్రపంచం వారిపైకి దూకుతున్నది. ఆ తర్వాత ఏం జరుగుతుంది? యేసు మరల వస్తాడు.

**ఎడ్ హిండ్సన్:...**యేసు తిరిగి వచ్చినపుడు ఆయన నోట ఖడ్గముండునని బైబిలు చెబుతున్నది. ఆయుధాలు తుపాకులు, టాంకులు కావు, వాక్యంతో మాట్లాడతాడు. ఆదిలో తన మాటలతో లోకాన్ని సృష్టించిన దేవుడు మాట్లాడగా క్రీస్తు విరోధి సైన్యం నాశనమౌతుంది, క్రూరమృగం, అబద్ధ ప్రవక్తలు అగ్ని గుండంలో వేయబడతారు. చివరికి క్రీస్తుకే మొత్తం విజయం లభిస్తుంది. ఆయన పరలోకంలోంచి తిరిగి వస్తూ

సంఘంపైకేత్తబడినపుడు తనతో తీసుకుని పోయిన వారితో తిరిగి వస్తాడు. ఇప్పటి సంఘం తిరస్కరించబడి హింసించబడిన సంఘం కాదు. ఈ సంఘం విజయాన్ని సాధించిన సంఘం యూదుడైన తన భర్తతో హార్మగిద్దోను యుద్ధ రంగం వైపుతన భర్తతో నడిచి వెళ్తున్నది. ఐతే ఈ యుద్ధ రంగంలో యుద్ధం జరగబోవడంలేదు. సమస్త అధికారం ఆయనదే. ఆయనే మాట్లాడుతున్నాడు. మీ హృదయాల్లోకి, ఆత్మలోకి. మనసులోకి మాట్లాడాలని కోరుతున్నాడు. 'నావద్దకు రండి విశ్రాంతి నిచ్చెదను' అంటున్నాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ప్రజలారా, ప్రభువు నామమున ప్రార్థించువారు రక్షణ పొందుదురని బైబిలన్నది. ఆయన రక్షిస్తాడు. ఐతే రక్షించమని అడగాలని కోరుతున్నాడు. నీవు పాపివని గుర్తించి, ఒప్పుకోవాలి. నీ పాపాల కోసం యేసు మరణించాడని విశ్వసించాలి. నీవు కోరితే ఆయన నీ జీవితంలోకి వచ్చి నిన్ను క్షమించి మార్చివేస్తాడు. తర్వాత ఈ సంఘటనలన్నిటిలో, చెడు సంఘటనలు, శ్రమలకాలం, ఇవేవీ నిన్ను భాదించవు దానికంటే ముందు, సంఘంలో సంఘంతో నువ్వూ పైకెత్తబడతావు. ఏదైనా అడ్డంకి రాకముందే నువ్వు ఇప్పుడే ప్రభువును ప్రార్థించాలని కోరుతున్నాను. జీవితంలోకి రమ్మని ప్రార్థించండి. వెంటనే ఆ విధంగా ప్రార్థించండి.

తర్వాత ఏమౌతుందనే అంశాన్ని తర్వాతి కార్యక్రమంలో చర్చిస్తాం. యేసు ఒక మాట చెప్పాడు. సైన్యమంతా హతమార్చబడింది. తర్వాత ఏమయ్యింది. ఇప్పుడు మనం వెయ్యేండ్ల రాజ్యంలోకి వస్తున్నాం. ఇక్కడ కొన్ని ఆసక్తికరమైన సంగతులు జరుగుతున్నాయి. వచ్చే వారం వాటిని చర్చించుకుందాం.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

దజాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా**, TN 37414** అమెరికా**.**

మా వెబ్ సైట్**: JAshow.org**